
ADVT FEATURE



జోర్దార్‌గా జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు





● డప్పు చప్పుళ్లు, డిజే సౌండ్లతో హోరెత్తిన సంగారెడ్డి

సంగారెడ్డి టౌన్, జూలై 8 : టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు సంగారెడ్డిలో జోర్దార్‌గా జరిగాయి. సాయంత్రం పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్దకు వచ్చిన జగ్గారెడ్డిని అభిమానులు, కార్యకర్తలు, భారీ ర్యాలీతో సంగారెడ్డి పట్టణంలోకి తీసుకువచ్చారు. అక్కడి నుంచి నాల్సాబ్‌గడ్డ వరకు అడుగడుగునా అభిమానులు, కార్యకర్తలు జగ్గారెడ్డికి నీరాజనాలు పలికారు. గజమాలలు, పూలమాలలతో ముంచెత్తారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డప్పుల చప్పుళ్లు, బ్యాండు మేళాలతో, టపాసుల పేలుళ్లతో, జగ్గారెడ్డిపై ప్రత్యేకంగా రూపొందించిన డిజే సౌండ్ పాటలతో సంగారెడ్డి పట్టణం మార్మోగింది.































advt

ఆశల పల్లకిలో.. ఆశావహులు

● జోగిపేట 'మార్కెట్' పీఠంపై పలువురి కన్ను

● మంత్రి ఆశీస్సుల కోసం ప్రయత్నాలు

జోగిపేట, జూలై 8 : మంత్రి దామోదర రాజనర్సింహా ప్రాతినిధ్యం వహిస్తున్న అందోలు నియోజకవర్గంలోని జోగిపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరిపై పలువురు నేతలు కన్నేశారు. ఎవరికి వారు పీఠం రేసులో నేనంటే నేనంటూ పావులు కదుపుతున్నారు. మంత్రి ఆశీస్సులు ఎవరికి ఉంటే వారికి పదవి దక్కే అవకాశం ఉండగా, ఆయన కరుణ కోసం ఎదురు చూస్తున్నారు.

జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఓసీ(జనరల్)కు రిజర్వ్ అయింది. దీంతో ఆశావహుల సంఖ్య అమాంతం పెరిగింది. అందోలు మండలం నుంచి సీనియర్ నాయకుడు మక్త జగన్మోహన్‌రెడ్డి (నేరడిగుంట), జీఆర్ మధుసూదన్‌రెడ్డి(డాకూరు), అక్సాన్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ జీఆర్ నరేందర్‌రెడ్డి(డాకూరు)తోపాటు పటోల్ల ధనంజయరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానాన్ని దక్కించుకునేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పుల్కల్ మండలం నుంచి సైతం ఒకరు పోటీలో ఉన్నట్లు సమాచారం. ఇందులో మక్త జగన్మోహన్‌రెడ్డి మంత్రి దామోదరకు ప్రధాన అనుచరుడిగా పేరుంది. మూడు దశాబ్దాలుగా నేరడిగుంట సర్పంచ్‌గా, స్కోర్(రెస్కో) డైరెక్టర్‌గా, సీడీసీ డైరెక్టర్ పదవులను నిర్వహించారు. జీఆర్ మధుసూదన్‌రెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకుల్లో ఒకరైన దివంగత జీఆర్ క్రిష్టారెడ్డికి విశ్వాసపాత్రుడిగా పేరుంది. ప్రత్యక్ష రాజకీయాల్లో పెద్దగా లేకున్నా.. క్రిష్టారెడ్డి కన్నుమూసిన తర్వాత గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన తెరపైకి వచ్చారు. అక్సాన్‌పల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు జీఆర్ నరేందర్‌రెడ్డి కూడా ఆశావహుల్లో ఉన్నారు. రెండు టర్మ్‌లుగా సొసైటీ చైర్మన్‌గా పని చేస్తున్నారు. రోళ్లపహాడ్‌కు చెందిన యువనాయకుడు పట్లోల్ల ధనుంజయరెడ్డి కొన్నేళ్లుగా మంత్రి దామోదర, ఆయన కుమార్తె త్రిషకు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. దామోదరకు పదవి లేని సమయంలో కూడా వెన్నంటి ఉన్నారు. వీరంతా మంత్రి దామోదరకు దగ్గర వారు కావడంతోపాటు ఎవరికి వారు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఏకాభిప్రాయంతో రండి..

నామినేటెడ్ పదవుల విషయంలో మంత్రి దామోదర్ స్పష్టమైన అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. నాయకుల, కార్యకర్తల అభీష్టం మేరకే పదవులు ఇస్తానని చెప్పినట్లు సమాచారం. ఏకభిప్రాయంతో వస్తే పదవులు వస్తాయని అన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని అందోలు, పుల్కల్, చౌటకూరు, టేక్మాల్ మండలాలకు చెందిన నాయకులను పిలిపించుకుని మాట్లాడినట్లు చెబుతున్నారు. జోగిపేట మార్కెట్ చైర్మన్‌గిరి కోసం పలువురు పోటీ పడుతున్న నేపథ్యంలో మంత్రి దామోదర మనసులో ఏముందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

మహిళా శక్తి మీ సేవ సెంటర్ల ఏర్పాటును నిలిపివేయాలి

● కలెక్టర్ కార్యాలయం వద్ద మీ సేవ నిర్వాహకులు నిరసన

సిద్దిపేట అర్బన్, జూలై 8 : మహిళా శక్తి పేరిట మహిళలకు గ్రామాల్లో మీసేవ కేంద్రాలను కేటాయించడాన్ని వ్యతిరేకిస్తున్నామని సిద్దిపేట మీసేవ నిర్వాహకులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా చార్జీలు పెంచమని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకున్నా సేవలు అందిస్తున్నామని, ప్రస్తుతం ప్రభుత్వం గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు కేటాయించడం వల్ల తాము నష్టపోతామని వాపోయారు. రెండు సంవత్సరాలుగా కుల, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇచ్చామని, కలెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా రావాల్సిన డబ్బును అందజేయాలని కోరారు. జిల్లాలోని ఉన్న మీసేవ కేంద్రాలకు ఒక్కోదానికి సుమారుగా రూ.30 నుంచి 40 వేల రూపాయలు రావాలని, త్వరగా విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గందే నాగరాజు, మద్దికుంట శ్రీకాంత్, నగేష్, నవీన్, భరత్, కిరణ్ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న మీ సేవ నిర్వాహకులు

అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

● గిరిజనులతో అటవీ శాఖ అధికారుల సమావేశం



గిరిజనులతో మాట్లాడుతున్న అటవీ అధికారులు

శివ్వంపేట, జూలై 8 : అటవీ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, సెక్షన్ ఆఫీసర్లు కిరణ్, సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని సీతారాం తండాలో నర్సాపూర్, తూప్రాన్ రేంజ్ పరిధిలోని అటవీ భూములు ఆక్రమణకు గురవుతుండడంతో సోమవారం రైతులతో అటవీశాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడవుల్లోకి ప్రవేశించి చెట్లను నరికి అటవీ భూములను దున్నితే నూతన చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని గిరిజనులను హెచ్చరించారు. కాగా ట్రిబుల్‌ఆర్‌లో భూములను కోల్పోతున్న పేద గిరిజన కుటుంబాలు దున్నుకోవడానికి ప్రభుత్వ భూమిని చూపించాలని అటవీ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు పొందడానికి గౌరవ జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకోవాలని అటవీశాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో కలీం, బీట్ ఆఫీసర్లు, చిరంజీవి, భరత్, గోపాల్ రెడ్డి, కుమార్ ఉన్నారు.

వానమ్మా వానమ్మా ఉయ్యాలో..

మర్కుక్, జూలై 8 : వరుణదేవా ఇకనైనా కరుణించవా, వానమ్మా వానమ్మా ఉయ్యాలో ఒక్కసారన్నా కురవమ్మో ఉయ్యాలో అంటూ సోమవారం మండల పరిదిలోని నర్సన్నపేట గ్రామంలో మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ వాన దేవుడిని ప్రార్థించారు. గ్రామంలోని కూడలి దగ్గర నిర్మించిన బొడ్రాయికి జల్ల కడవలతో జలాభిషేకం చేశారు.



జల్లకడువలతో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కాలుష్యం వెదజల్లుతున్న కర్మాగారం

● కలుషితమవుతున్న భూగర్భజలాలు

● పట్టించుకోని అధికారులు



దెబ్బతిన్న పత్తి పంట

ఝరాసంగం, జూలై 8: మండల పరిధిలోని కుప్పానగర్ శివారులో ఏర్పాటు చేసిన ఓ రసాయన కర్మాగారం వెదజల్లుతున్న కాలుష్యం వల్ల భూగర్భజలాలు కలుషితమవుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కర్మాగారం ప్రారంభానికి ముందు నుంచే స్థానికుల నుంచి త్రీవ వ్యతిరేకత వ్యక్తం అయింది. అయినా, అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు కర్మాగారం యాజమాన్యం ఆడింది ఆట పాడింది పాటగా మారింది. కర్మాగారం యాజమాన్యం వర్షాలు పడిన సమయంలో గుట్టు చప్పుడు కాకుండా దిగువన ఉన్న గుండం చెరువులోకి రసాయన వ్యర్థాలను వదలుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఆ నీటిని మూగ జీవాలు తాగలేని పరిస్థితి నెలకొంది. అలాగే, భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు సాగు చేసిన పంటలూ ఎదగడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ వచ్చే దుర్వాసనతో చిన్నారులు అస్వస్థతకు గురవుతున్నారని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కర్మాగారం నుంచి వ్యర్థాలు బయటకు రాకుండా కట్టడి చేయాలని కోరుతున్నారు.

హాస్టల్ భవనం పైనుంచి దూకిన విద్యార్థిని

● తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

రాయికోడ్, జూలై 8: గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని హాస్టల్ రెండో అంతస్తు నుంచి దూకి తీవ్ర గాయాల పాలైంది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ శివారులో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల హాస్టల్‌లో సోమవారం జరిగింది. ఈ పాఠశాలలో మల్లేశ్వరి (15) పదో తరగతి చదువుతోంది. సోమవారం ఆమె హాస్టల్ రెండో అంతస్తుపై నుంచి ఒక్కసారిగా దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆమెను వెంటనే జహీరాబాద్ ఆస్పత్రికి, అక్కడి నుంచి సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాలిక మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతోనే ఆమె భవనంపై నుంచి దూకిందని హాస్టల్ సిబ్బంది చెబుతుండగా, బాలిక కుటుంబీకులు మాత్రం ఎవరో పైనుంచి తోసేశారని చెబుతున్నారు. జిల్లా అధికారి భీమయ్య హాస్టల్‌ను సందర్శించి, విచారణ చేపట్టారు.

వాహన తనిఖీల్లో పట్టుబడిన బోరు మోటార్ దొంగలు



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్

దౌల్తాబాద్, జూలై 8 : మండల పరిధిలోని ఉప్పరపల్లి శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా బోరు మోటార్ నిందితులు పట్టుబడ్డారు. సోమవారం దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్‌ప్రేమ్‌దీప్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గువ్వలేగి గ్రామానికి చెందిన బోయిని భిక్షపతి ఇంటి ఎదుట ఉన్న బోరు మోటార్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు 4న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సోమవారం ఉదయం మండల పరిధిలోని ఉప్పరపల్లి శివారులో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై బోర్ మోటారును తీసుకుని రామయంపేట వైపు వెళ్తుతుండగా పోలీసులకు అనుమానం వచ్చి విచారించగా దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. డి.ధర్మారం గ్రామానికి చెందిన ముగ్గురు నిందితులు బొడ్డు స్వామి, బొడ్డు లక్ష్మీనర్సయ్య, పోసాన్‌పల్లికి చెందిన అబ్రమైన సత్తయ్యను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బంగార ఆభరణాల చోరీ కేసును ఛేదించిన పోలీసులు

శివ్వంపేట, జూలై 8 : ఐదు రోజుల క్రితం సికింద్లాపూర్‌లో ఓ ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీ చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తూప్రాన్ సీఐ రంగ కృష్ణ వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ జీడిమెట్ల ప్రాంతానికి చెందిన నిందితుడు కల్లే మహేష్ మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో ఈనెల 3న దొంతికే మహేష్ ఇంట్లోని బీరువాను ధ్వంసం చేసి తొమ్మిది తులాల బంగారు ఆభరణాలను అపహరించాడు. నిందితుడిని పట్టుకుని అతడిని నుంచి ఆభరణాలు రూ.వేయి నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రంగకృష్ణ తెలిపారు. అతడు గతంలో 23 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.50 వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

వర్గల్, జూలై 8 : వర్గల్ మండలం గౌరారంలో సోమవారం ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను టాస్క్‌ఫోర్స్, గౌరారం పోలీసులు పట్టుకున్నారు. గౌరారం గ్రామంలో దోసపాటి మహేష్ కుమార్ కిరాణ దుకాణంలో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు విక్రయిస్తున్నడన్న సమాచారం మేరకు సిదిపేట టాస్క్‌ఫోర్స్, గౌరారం పోలీసులు కలిసి కిరాణ దుకాణానికి చేరుకుని తనిఖీలు చేశారు. బాక్స్‌లలో దాచి ఉంచిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. మహేష్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైన అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కాపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారుల ఫోన్ నంబర్లు 8712667445, 8712667446, 8712667447కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.



నిందితుడిని చూపుతున్న పోలీసులు

విద్యుదాఘాతంలో రైతు మృతి

అక్కన్నపేట, జూలై 8 : పొలంలో ఓ రైతు బోరుమోటారు విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా కరెంటు షాక్‌తో మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్కన్నపేట మండలం పంతులుతండా గ్రామపంచాయతీ హెమసింగ్ తండాకు చెందిన రైతు భూక్య శివలాల్‌నాయక్(50) తన వ్యవసాయ బోరు వద్ద విద్యుత్ సరఫరా కావడం లేదని మరమ్మత్తులు చేస్తుండంగా ఒక్కసారిగా కరెంటు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. శివలాల్‌కు భార్య దేవితో పాటు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని పోలీసులు తెలిపారు.


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సంగారెడ్డి మెదక్ జిల్లాల వార్తలు

7

మంగళవారం 9 జూలై 2024



హాస్టల్ భవనం పైనుంచి దూకిన విద్యార్థిని

● తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు



7లో

గాయపడిన విద్యార్థి మల్లేశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చెన్నూరి రూపేష్

ఉద్యోగుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్

- ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి ట్రాఫిక్ మార్షల్స్
- సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి క్రైం, జూలై 8 : పరిశ్రమల ఉద్యోగుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి లాభాపేక్ష లేకుండా సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ పనిచేస్తున్నదని సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌన్సిల్‌లో సంగారెడ్డి జిల్లాలోని వివిధ రకాల పరిశ్రమలు, ఇంజనీరింగ్, మెడికల్ విద్యా సంస్థల యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల్లో తరచూ చోటు చేసుకుంటున్న వివిధ రకాల ప్రమాదాలు, పరిశ్రమలు, విద్యా సంస్థల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ఫైర్ సేఫ్టీ వంటి అంశాల గురించి ఆయన చర్చించారు. అలాగే పరిశ్రమల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు కావాల్సిన భద్రత, రవాణా, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, ఇండస్ట్రీస్ సెక్యూరిటీ, సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణ గురించి చర్చించారు. పారిశ్రామిక వేత్తలు జిల్లాలో పెట్టుబడులు పెట్టాలన్నా, కొత్త పరిశ్రమలు స్థాపించాలన్నా జిల్లాలో వారి పరిశ్రమలకు సరైన భద్రత, రక్షణ ఉందనే నమ్మకాన్ని వారిలో కలిగించినప్పుడే కొత్త పరిశ్రమల స్థాపన సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతీ కంపెనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, పరిశ్రమల, విద్యా సంస్థల బస్ డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేయాలన్నారు. పారిశ్రామిక వాడల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి ట్రాఫిక్ మార్షల్‌ను ఈ సొసైటీ ద్వారా నియమించడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎసం జీవరావు, కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీ రంజిత్‌కిరణ్, రమేష్, సభ్యులు వెంకటేశ్వర్‌రావు, ఆనందరావు, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్, ఇన్‌స్పెక్టర్లు రమేష్, నవీన్, లాలూనాయక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పదవులొచ్చాయ్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలి సారిగా పదవుల పంపకం మొదలైంది. ఈ మేరకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులను వెలువరించారు. మూడు నెలల క్రితమే దీనికి సంబంధించి ప్రకటన వచ్చినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ కారణంగా ఉత్తర్వులు అమల్లోకి రాలేదు. స్వల్ప మార్పులు చేర్పులతో సోమవారం తుది జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో ఉమ్మడి జిల్లాకు మూడు పదవులు దక్కగా వీరంతా కూడా సంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలే కావడం గమనార్హం. రెండేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగుతారు. సిద్దిపేట, మెదక్ జిల్లాల ఆశావహులకు నిరాశ తప్పలేదు.

- ముగ్గురికి కార్పొరేషన్ పోస్టులు
- 3 నెలల క్రితమే ప్రకటన.. తాజాగా ఉత్తర్వులు
- సంగారెడ్డి జిల్లా వాసులనే వరించిన పీఠాలు
- సిద్దిపేట, మెదక్ జిల్లాల నేతలకు 'నో ఛాన్స్'
- రెండో జాబితా కోసం ఆశావహుల ఎదురుచూపు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, జూలై 8: నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ నేతలు గంపెడాశలు పెట్టుకున్న నేపథ్యంలో తొలి జాబితా చర్చనీయాంశంగా మారింది. మూడు నెలల కిందటే జాబితాను ప్రకటించగా పలు అభ్యంతరాలు వచ్చాయి. అయితే దశలవారీగా పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని కాంగ్రెస్ ముఖ్యనేతలు హామీ ఇవ్వడంతో సద్దుమణిగారు. పాత పదవులతోపాటు కొత్త పదవులను జోడించి జంబో జాబితా విడుదల చేస్తారని అంతా భావించారు. కానీ 35 మందికి మాత్రమే అవకాశాలు దక్కాయి. ఇందులో సంగారెడ్డి జిల్లా నేతలు ముగ్గురు ఉన్నారు.

నిర్మలాజగ్గారెడ్డికి 'పారిశ్రామిక సంస్థ'

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి సతీమణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డికి కీలకమైన పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఆమె స్టాఫ్ నర్సుగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి రాజకీయ అరంగేట్రం చేశారు. భర్త జగ్గారెడ్డి ఆశయాల్లోనూ భాగస్వామిగా తనవంతు పాత్ర నిర్వహిస్తున్నారు. డీసీసీ అధ్యక్షురాలిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు సాధించడంలో జగ్గారెడ్డి కీలకపాత్ర పోషించారు. పారిశ్రామికంగా విస్తరించిన జిల్లాకు ఈ పదవి దక్కడంతో పరిశ్రమల అభివృద్ధి సాకారమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



నిర్మలాజగ్గారెడ్డి

ఫహీంకు ఫుడ్ కార్పొరేషన్

పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన ఎం.ఏ ఫహీంకూ తొలి జాబితాలోనే చోటు దక్కింది. టీడీపీ అనుబంధ విద్యార్థి విభాగం టీఎన్ఎస్ఎఫ్ ద్వారా 2004లో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి ఆ పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేశారు. 2014లో కాంగ్రెస్‌లో చేరి రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా, కమ్యూనికేషన్ విభాగం ఇన్‌చార్జిగా కీలక స్థానాల్లో కొనసాగుతూ వస్తున్నారు. తాజాగా ఆయనకు తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించారు. సోమవారం తన చాంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు.




ఎన్. గిరిధర్‌రెడ్డి

గిరిధర్‌రెడ్డికి 'సెట్విన్'

జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లికి చెందిన నందారం గిరిధర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. ఎంపీటీసీగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి జహీరాబాద్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. ఇటీవలే ఐదేళ్ల గడువు పూర్తిచేసుకుని పదవీ విరమణ పొందారు. తాజాగా వెల్లడించిన రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల జాబితాలో గిరిధర్‌రెడ్డికి చోటు దక్కింది. సెట్విన్ సంస్థకు చైర్మన్‌గా నియమించారు. జంటనగరాల్లో ఉపాధి కల్పన, శిక్షణ తరగతులు అందించే కీలకమైన సొసైటీ ఇది. వ్యాపార రంగంలోనూ ఉన్న ఈయన.. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తోడల్లుడు.



ఎం.ఏ ఫహీమ్



సిద్దిపేట, మెదక్ జిల్లాల నేతలకు నిరాశ..

సిద్దిపేట, మెదక్ జిల్లాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ఆశావహులకు ఈ జాబితాలో నిరాశ తప్పలేదు. ప్రకటించిన మూడు పదవులూ సంగారెడ్డి జిల్లాకే దక్కడంతో రెండవ జాబితాపై ఆశలు పెట్టుకున్నారు. గడిచిన పార్లమెంటు ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలతోపాటు మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరిగింది. అంతేకాకుండా బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏళ్ల తరబడిగా కాంగ్రెస్ పార్టీకి విధేయతను ప్రదర్శించినవారంతా పదవుల కోసం పోటీపడుతున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులతోపాటు కీలకమైన నామినేటెడ్ పదవులు దక్కుతాయని ఆశిస్తున్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

నారాయణఖేడ్, జూలై 8: గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 21న సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నుంచి తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులను నడుపనున్నట్లు ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య సోమవారం తెలిపారు. ఈ నెల 19న సాయంత్రం 4 గంటలకు ఖేడ్ నుంచి బయలుదేరి 20న కాణిపాకం, వేలూరుగోల్డెన్ టెంపుల్ మీదుగా అదేరోజు సాయంత్రం అరుణాచలానికి బస్సు చేరుకుంటుందని పేర్కొన్నారు. 21న గురుపౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ, దర్శనం చేసుకొని సాయంత్రం 4 గంటలకు జోగులాంబ శక్తిపీఠాన్ని దర్శించుకొని 22న తేదీన ఖేడ్‌కు చేరుకుటుందని తెలిపారు. బస్సు చార్జీలు రానుపోను ఒక్కొక్కరికి రూ.4,300 ఉంటుందని తెలియజేశారు. భక్తులు ముందుగానే టికెట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. భక్తుల సంఖ్యను బట్టి ఎన్ని బస్సులైనా నడుపుతామని తెలిపారు. వివరాలకు 9441071134, 9959223170, 9704885694, 9676667703 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



పచ్చందనమే.. పచ్చదనమే..

- ఊరూరా వనమహోత్సవం
- 34 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం
- ఇప్పటికి లక్ష్య సాధనలో 20 శాతం పూర్తి
- శాఖలవారీగా మొక్కల కేటాయింపు

మెదక్, జూలై 8: జిల్లాలో పచ్చదనమే లక్ష్యంగా వివిధశాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2015 నుంచి హరితహారం పేరిట కొనసాగుతున్న కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచి వనమహోత్సవం పేరిట నిర్వహించాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ ఏడాది వనమహోత్సవంలో భాగంగా జిల్లావ్యాప్తంగా 34 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. శాఖలవారీగా లక్ష్యాలను రూపొందించాలని కలెక్టర్ నిర్దేశించారు. ఇందుకోసం వనమహోత్సవం కన్వీనర్‌గా జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్‌ను నియమించారు. ఇప్పటికే 20 శాతం మొక్కలు నాటినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈమేరకు ప్రతీరోజు జిల్లాలో నాటిన మొక్కల వివరాలు రాష్ట్ర అధికారులకు పంపుతున్నారు.

6.96 లక్షల మొక్కలు

జిల్లాలో ఈ సంవత్సరం 34 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వనమహోత్సవం కన్వీనర్, జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ తెలిపారు. ఇప్పటి వరకు 6.96 లక్షల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. సరిపడా వర్షాలు కురిసిన ప్రాంతాలలోనే మొక్కలు నాటుతున్నామని తెలిపారు. వర్షాలు లేనిచోట గుంతలు తీయడం కూడా ఇబ్బందిగానే ఉందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు.

ఊరికో నర్సరీ

జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామానికొకటి చొప్పున 469 నర్సరీలను ఏర్పాటు చేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో 9 నర్సరీలను నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీల్లోనూ ప్రత్యేకంగా నర్సరీలను ఏర్పాటుచేసి మొక్కలను పెంచుతున్నారు. వనమహోత్సవంలో భాగంగా ఈసారి కొత్త ప్రదేశాల్లో మొక్కలు నాటాలని నిర్ణయించారు. జిల్లావ్యాప్తంగా 20 ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటలని నిర్దేశించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అత్యధికంగా 18 లక్షల మొక్కలు నాటుతున్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. జిల్లాలోని తూప్రాన్, రామాయంపేట, నర్సాపూర్, మెదక్ మున్సిపాలిటీల పరిధిలో 3 లక్షల మొక్కలు నాటనున్నారు.

వీఐపీ ప్లాంటేషన్‌లకు గ్రామాల ఎంపిక

1950లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రస్తుతం 75 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా వజ్రోత్సవ వనమహోత్సవం కార్యక్రమంగా నామకరణం చేసి వీఐపీ ప్లాంటేషన్ పేరిట ప్రత్యేక ప్రాంతాలను అధికారులు ఎంపిక చేస్తున్నారు. ఇందుకోసం ప్రతీ మండలం నుండీ రెండేసి గ్రామాలను గుర్తిస్తున్నారు. ప్రత్యేక వ్యక్తులు, మంత్రులు వివిధ హోదాలలో ఉన్నవారు జిల్లాకు విచ్చేసిన సందర్భంలో వారి చేతుల మీదుగా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఆర్‌డీఏ శ్రీనివాస్‌రావు తెలిపారు.

ఆదర్శంగా అభివృద్ధి చేస్తా..

రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ రైలు మార్గం ఏర్పాటుకు కృషి

కార్యకర్తలే అసలైన విజేతలు : మెదక్ ఎంపీ రఘునందన్‌రావు



నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

నర్సాపూర్/మెదక్ అర్బన్, జూలై 8: మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని సెగ్మెంట్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంతో పాటు నర్సాపూర్ పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ త్వరలో పూర్తిగా కనుమరుగవుతుందని, బీఆర్ఎస్ నేటి దుస్థితికి ఆ పార్టీ నేతల తీరే కారణమని విమర్శించారు. మెదక్ ఎంపీగా అసలు విజేతలు కార్యకర్తలు, ఓటర్లేనని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడం కోసం తన పరిధిలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికో కార్యాలయాన్ని ఏర్పాటుచేసి సిబ్బందిని అందుబాటులో ఉంచుతానని చెప్పారు. రీజినల్ రింగురోడ్డు వెంటనే రైలు మార్గం కోసం కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నర్సాపూర్‌కు రైలు రావాలనే కలను నిజం చేస్తానని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం కోసం ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్‌యాదవ్, రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న రమేష్‌గౌడ్, అధికార ప్రతినిధి పెద్ద రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చేస్‌యాదవ్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణరావు, పట్టణ అధ్యక్షుడు అంజిగౌడ్, కో కన్వీనర్ సతీష్‌యాదవ్, ఆయా మండలాల బీజేపీ అధ్యక్షులు నగేష్, రాకేష్, నాగప్రభు, రవి, నర్సింహులు, వేణు, కౌన్సిలర్లు యాదగిరి, లత, నేతలు మల్లేశ్‌గౌడ్‌తో తదితరులు పాల్గొన్నారు. మెదక్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత, నాయకులు నర్సింగరావు, ఎంఎల్ఎన్ రెడ్డి, నందారెడ్డి, రాగిరాములు, అసెంబ్లీ కన్వీనర్ మధు, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ దర్శన్ స్కీం కింద ఏడుపాయల అభివృద్ధి

పాపన్నపేట : కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ దర్శన్ స్కీం కింద ఏడుపాయల క్షేత్రంలో శాశ్వత అభివృద్ధి పనులు చేస్తానని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు. మెదక్ ఎంపీగా గెలిచిన అనంతరం తొలిసారి వనదుర్గామాత దర్శనానికి ఆయన సోమవారం వచ్చారు. రాజగోపురం నుంచి ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనవెంట బీజేపీ జిల్లా అధ్యక్షడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత, జిల్లా మహిళా అధ్యక్షురాలు వీణ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయుడిని ఊరేగిస్తున్న విద్యార్థులు

ఆదర్శ ఉపాధ్యాయుడికి ఆత్మీయ వీడ్కోలు

భుజాలపై ఎత్తుకుని ఊరేగించిన విద్యార్థులు

జోగిపేట, జూలై 8 : ఉద్యోగికి బదిలీలు సహజం. బదిలీపై వెళ్తున్నప్పుడు తోటి ఉద్యోగులు, ఉపాధ్యాయుడైతే విద్యార్థులు ఘనంగా సన్మానించి, సాగనంపుతుంటారు. అయితే, తమకు ఎనిమిదేళ్లుగా విద్యాబుద్ధులు నేర్పిన వ్యాయామ ఉపాధ్యాయుడిని విద్యార్థులు భుజానికి ఎత్తుకుని ఊరేగిస్తూ సాగనంపారు. సంగారెడ్డి జిల్లా అందోలులోని ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేసిన వీబీ శ్రీనివాస్ ఎనిమిదేళ్లుగా, విద్యార్థులకు వివిధ రకాలైన ఆటల్లో తర్ఫీదునిచ్చారు. పాటు శారీక ధృడత్వం కోసం పలు వ్యాయామాలను నేర్పారు. ఉదయం 9:30కి పాఠశాల ప్రారంభమైతే, వీబీ శ్రీనివాస్ మాత్రం.. ఉదయం 6 గంటలకే పాఠశాల గ్రౌండ్‌లోకి వచ్చి, విద్యార్థులతో వ్యాయామమంతోపాటు, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, వాలీబాల్ తదితర ఆటల్లో మెళకువలను నేర్పేవారు. సాయంత్రం కూడా పాఠశాల సమయం పూర్తైన తర్వాత కూడా 7 గంటల వరకూ మైదానంలోనే ఉంటూ విద్యార్థులతో మమేకమయ్యేవారు. ఇంతేగాకుండా ఎన్‌సీసీ తదితర విభాగాల్లోనూ శిక్షణనిచ్చేవారు. బీఈటీ లాంటి ఉద్యోగార్థ శిక్షణ కోర్సు, పలు, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి టోర్నమెంట్లలో పాల్గొనేలా శిక్షణ ఇస్తూ వారిని మెరికలుగా తయారు చేశారు. గత వారంలో ఆయన ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. తమ కోసం ఇంత చేసిన టీచర్ బదిలీపై వెళ్తుండగా, విద్యార్థులు తట్టుకోలేకపోయారు. సోమవారం సాయంత్రం వీబీ శ్రీనివాస్ దంపతులను పాఠశాలకు పిలిచిన విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం శ్రీనివాస్‌ను భుజాలపైకెత్తుకుని, పట్టణంలోని ప్రధాన వీధిలో ఊరేగించి, కారులో పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. కన్నీళ్ల పర్యంతమై, ఆయనకు వీడ్కోలు పలికారు. వారి ప్రేమకు చలించి పోయిన వీబీ శ్రీనివాస్ తాను కూడా పిల్లలతో పాటు కన్నీటి పర్యంతమై, బాధతో వీడ్కోలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు, నియోజకవర్గంలో వైరల్ అయ్యాయి.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

- ఇళ్లు, భూ సమస్యల పరిష్కారం కోసమే అధికం
- అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ల ఆదేశం

ప్రజా సమస్యలపై దరఖాస్తులు స్వీకరించేందుకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి జనం పోటెత్తారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఇందులో అత్యధికంగా ఇళ్లు మంజూరు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని అర్జీలు అందజేశారు.

మెదక్ అర్బన్, జూలై 8: మెదక్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారని, ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ సమస్యలపై 184 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా భూ సమస్యలపై 48, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం 47 అర్జీలు వచ్చాయి. వృద్ధాప్య పెన్షన్ కోసం 20, జీవనోపాధి కోసం 5, ఇతర సమస్యలపై 64 అర్జీలు అందినట్టు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్



సంగారెడ్డిలో ప్రజావాణికి వచ్చిన వీఆర్ఏల వారసులు

డివిజన్‌స్థాయి ప్రజావాణికి 42 దరఖాస్తులు

మెదక్ డివిజన్ స్థాయిలో తొలిసారి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ స్థాయిలో 42 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం 28, భూ సమస్యలపై 11, మిగిలినవి ఇతర సమస్యలపై వచ్చాయి. అలాగే, జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎస్పీ డా. బాలస్వామి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఫోన్‌లో ఆదేశించారు.

ఉద్యోగ నియామకాలు చేపట్టండి

సంగారెడ్డి రూరల్ : పదవీ విరమణ చేసే వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలని వీఆర్ఏల వారసులు కలెక్టర్ వల్లూరు క్రాంతిని వేడుకున్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన చిన్నపాపని పెంటయ్యకు మంబాపూర్ గ్రామంలో నాలుగెకరాల భూమి ఉన్నదని, ధరణిలో నమోదుచేసి కొత్త పాస్‌బుక్కులు ఇప్పించాలని అర్జీలో కోరారు. న్యాల్‌కల్ మండలం రేజింతల్ గ్రామానికి చెందిన వృద్ధుడు భాస్కర్ పింఛన్ ఇప్పించాలని విన్నవించారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్‌యాదవ్ ఫిర్యాదు చేశారు. వీటితో పాటు భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి కోసం అర్జీలు అందజేశారు. పరిశీలించిన కలెక్టర్ బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● మెదక్ ఎస్పీ డా. బాలస్వామి

మెదక్ అర్బన్, జూలై 8: పోలీసు ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డా. బాలస్వామి సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఫోన్‌లో ఆదేశించారు.జిల్లా నలుమూలల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు.

14వ వార్డులో సెల్‌టవర్ పనులు ఆపాలి

సదాశివపేట, జూలై 8: పట్టణంలోని 14వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓ సెల్ టవర్ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ సోమవారం వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వార్డులో ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించేలా పాఠశాల, ఆలయాలు, ప్రార్థన మందిరాలకు అత్యంత సమీపంలో సెల్ టవర్ నిర్మించడం సరికాదని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ వెంటనే వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల అభ్యంతరం ఉన్న టవర్ పనులను నిలిపివేయాలని తెలిపారు.

శేరిపల్లిలో జల్‌జీవన్ మిషన్ సర్వే

చేగుంట, జూలై 8: జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో సోమవారం అధికారులు మిషన్ భగీరథ నీటి నమూనాల సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఇంటింటి సర్వే నిర్వ నిర్వహించారు. తాగు నీటి పథకాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలను అభ్యంతరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈ స్వప్న, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను, ల్యాబ్ అసిస్టెంట్ శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయాల్లో ప్రజావాణి

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతీ వారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించడం తెలిసిందే. సోమవారం మొదటిసారిగా మెదక్ జిల్లాలోని ఆయా మండల తహసీల్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్థానిక తహసీల్ కార్యాలయాల్లో తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేశారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో సైతం ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు.



మెదక్ తహసీల్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



మనోహరాబాద్: ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

మెదక్ కల్చరల్, జూలై 8: మెదక్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా, ఎమ్మార్వో శ్రీనివాస్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 18 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. డబుల్‌బెడ్రూంల అర్జీలు అత్యధికంగా అందినట్టు చెప్పారు.

● **రామాయంపేట:** పట్టణంలో మొదటిసారిగా నిర్వహించిన ప్రజావాణిలో 51 ఫిర్యాదులు వచ్చాయి. మెదక్ - సిద్దిపేట నూతన బైపాస్ చెయ్యొద్దంటూ పలువురు రైతులు తహసీల్దార్ రజనికి విజ్ఞప్తి చేశారు. అలాగే మరికొందరు వ్యవసాయ భూముల సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

● **నర్సాపూర్:** నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 8 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల నుంచి పలువురు ఈ ఫిర్యాదులు చేయగా అందులో శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన సమీర అనే మహిళ గతంలో తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు యత్నిస్తున్నాడని న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా మరో ఫిర్యాదులో నర్సాపూర్ మండలం మహ్మదాబాద్‌కు చెందిన బానోత్‌రాములు అనే వ్యక్తి తన పదిగుంటల భూమి కాలువ కోసం పోతున్నదని, తనకు తగిన న్యాయం చేయాలని కోరారు. వీటితో పాటు మరో ఆరు ఫిర్యాదులు కూడా వచ్చాయని ఆర్డీవో తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో నర్సాపూర్ మండలం మూసాపేట గ్రామానికి చెందిన భిక్షపతి అనే రైతుకు చెందిన పట్టా భూమికి సంబంధించి ధరణిలో ఇతరుల పేరు వస్తుందని, పరిష్కరించాలని కోరినట్లు తహసీల్దార్ కమలాద్రి తెలిపారు.

● **కౌల్దారం:** స్థానిక తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఒకే దరఖాస్తు వచ్చింది. కిష్టాపూర్ గ్రామానికి చెందిన వడ్డె కిష్టయ్యకు చెందిన భూమి మరొకరి పేరిట వచ్చిందని, తన పేరు మీదకు మార్చాలని డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్‌కు ఫిర్యాదు చేశాడు.

● **చేగుంట:** చేగుంట తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజావాణిలో రెడ్డిపల్లి గ్రామానికి మిస్సింగ్ సర్వే నెంబర్ గురించి ఒకే దరఖాస్తు అందినట్టు డిప్యూటీ తహసీల్దార్ స్వప్న తెలిపారు.

● **చిన్నశంకరం పేట:** స్థానిక తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్ ఫిర్యాదులు స్వీకరించారు. మిర్జాపల్లి నుంచి జీరో బిల్ కోసం దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ గోవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

● **మనోహరాబాద్:** మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో 6 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో డీటీ కౌశిక, ఆర్ఐ దీక్షిత్, ఏవో శ్రవంతి, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

చేపలు వేటకు వెళ్లి.. విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



మృతి చెందిన సుభాష్

కల్హేర్, జూలై 8: చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ సంఘటన సంఘటన సిర్గాపూర్ మండలంలోని అంతర్గాం శివారులో సోమవారం జరిగింది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సిర్గాపూర్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన తొంటోళ్ల సుభాష్(30) ఆదివారం ఇంటి నుంచి వెళ్లి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదని, సోమవారం కుటుంబీకులు గాలిస్తుండగా గ్రామ శివారులోని తంబల మడుగు వాగులో సుభాష్ చనిపోయినట్లు గుర్తించారు. సుభాష్ అప్పుడప్పుడు నీటిలో విద్యుత్ షాక్ పెట్టి చేపలు పట్టేవాడని, ఇదే క్రమంలో చేపలు పట్టేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మరణించి ఉంటాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు.. యువకుడి మృతి



రమేష్ మృతదేహం

కౌల్దారం, జూలై 8: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి సోమవారం సాయంత్రం మృతి చెందాడు. కౌల్దారం ఎస్ఐ మహ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణం నర్సిఖేడ్ ప్రాంతానికి చెందిన భాజ రమేష్(21), అతడి స్నేహితుడైన తూర్పాటి విజయకాంత్‌తో కలిసి ఆదివారం పోతంశెట్‌పల్లిలోని బంధువుల ఇంట్లో విందుకు వెళ్లారు. రాత్రి 11.45 గంటల సమయంలో తిరిగి మెదక్‌కు బైక్‌పై వెళ్తుండగా పోతంశెట్‌పల్లి టీ జంక్షన్ సమీపంలోని హర్షిత రెస్టారెంట్ వద్ద బైక్ అదుపు తప్పి కిందపడటంతో రమేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే విజయకాంత్‌కు కుడి కాలు, ముఖంపై బలమైన గాయాలయ్యాయి. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నల్లవల్లిలో యువతి అదృశ్యం



మంజుల (ఫైల్)

గుమ్మడిదల, జూలై 8: పరిశ్రమలో డ్యూటీకి వెళ్తున్నట్టు చెప్పిన యువతి అదృశ్యమైన సంఘటన సోమవారం గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన జట్రోత్ మంజుల అనే యువతి 7వ తేదీ ఉదయం జిన్నారం మండలం గడ్డపాతరంలో ఓ పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమకు డ్యూటీకి వెళ్తున్నట్టు చెప్పి వెళ్లగా, తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికినా ఫలితం లేకపోయింది. తల్లి జట్రోత్ బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సంగారెడ్డిలో కూలీ..



అంకుష్ (ఫైల్)

సంగారెడ్డి క్రైం, జూలై 8: కూలీ పని నిమిత్తం కామారెడ్డి జిల్లా నుంచి వచ్చిన ఓ కూలీ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో అదృశ్యమయ్యాడు. పట్టణ సీఐ ఎస్..భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.... కామారెడ్డి జిల్లా, గాంధారి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన జాట్ వే అంకుష్ (30) కూలీ పని నిమిత్తం సంగారెడ్డి పట్టణానికి ఇటీవల వచ్చాడు. పట్టణంలోని రాజంపేటలో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. కాగా ఈ నెల 3వ తేదీ నుంచి అతని ఫోన్ పనిచేయకపోవడంతో ఆందోళన చెందిన అంకుష్ తండ్రి పర్తి సంగారెడ్డి పట్టణానికి వచ్చి పట్టణ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. తన కొడుకు ఆచూకీ తెలపాలని ఆయన పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ భాస్కర్ తెలిపారు.

స్టోన్ క్రషర్లలో పీసీబీ అధికారుల పరిశీలన



మాదారంలో స్టోన్ క్రషర్ల వద్ద పరిశీలన జరుపుతున్న పీసీబీ అధికారులు

జిన్నారం, జూలై 8: ఇటీవల స్టోన్ క్రషర్ల వాయు, శబ్ద కాలుష్యంపై మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, గ్రామస్థులు ఫిర్యాదు చేయగా.. సోమవారం పీసీబీ ఏఈ విజయ్ పరిశీలన జరిపారు. త్వరలోనే క్రషర్ యజమానులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. కాగా స్టోన్ క్రషర్ల కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని నాయకులు గణేష్ తదితరులు పీసీబీ అధికారులను కోరారు.

హోటళ్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 8: అపరిశుభ్ర వాతావరణం, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వినియోగిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ జానకిరాంసాగర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని పలు హోటళ్లు, బేకరీలు, పండ్ల దుకాణాల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్ బృందం తనిఖీలు చేపట్టి, పలు హోటళ్లలో నిల్వ తినుబండారాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మరోసారి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వాడినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరికొన్ని బేకరీలలో సైతం తనిఖీ చేసిన బృందం వారికి జరిమానాలు విధించారు. అనంతరం పండ్ల దుకాణాలు, స్వీట్స్ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తనిఖీలు నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను వాడుతున్నవారికి రూ.17,500 జరిమానా విధించినట్లు తెలిపారు. తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు జవాన్లు ఉన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్‌గా అఖిలేష్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

గుమ్మడిదల, జులై 8: గుమ్మడిదల మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా నియామకమైన అఖిలేష్‌రెడ్డి సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సన్మానించి, ఘనస్వాగతం పలికారు.

ఇన్‌చార్జి డీటీగా సతీష్‌కుమార్

నాగల్‌గిద్ద, జూలై 8: నాగల్‌గిద్ద మండల ఇన్‌చార్జి డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం నారాయణఖేడ్ ఆర్డీవో ఆఫీసులో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తుండగా, అధికారుల ఆదేశాల మేరకు ఇన్‌చార్జి డిప్యూటీ తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించారు.

ఖేడ్ డీటీగా రాజుపటేల్

నారాయణఖేడ్, జూలై 8: నారాయణఖేడ్ డిప్యూటీ తహసీల్దార్‌గా రాజుపటేల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక తహసీల్దార్ భాస్కర్ ఆయనను కార్యాలయంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

వాసవీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడిగా చందా శ్రీధర్

సంగారెడ్డి అర్బన్, జూలై 8: వాసవీ క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడిగా సంగారెడ్డికి చెందిన చందా శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ అధ్యక్షుడు రవిచంద్రన్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో వాసవీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడిగా చందాశ్రీధర్ ప్రమాణ స్వీకారం చేశారు.

ఎంటెక్‌లో వైష్ణవికి గోల్డ్‌మెడల్



నాగారం వైష్ణవి

సదాశివపేట, జూలై 8: పట్టణానికి చెందిన నాగారం వైష్ణవి ఎంటెక్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. 2022-23 సంవత్సరంలో హైదరాబాద్ (సీవీఆర్) కళాశాలలో విద్యను అభ్యసించిన వైష్ణవి యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వైష్ణవిని ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో వైష్ణవి తల్లితండ్రులు నాగారం నర్సింహులు, మాధవి, రాజు వైష్ణవి, జగదీశ్వర్, సువర్ణ హేమంత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

సంగారెడ్డి రూరల్, జులై 8: సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంటలో లింగాగౌడ్ అనే రైతుకు చెందిన గేదె సోమవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైన గేదె అక్కడికక్కడే మృతి చెందిందని, ఇది ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని బాధితుడు ఆరోపించాడు. గేదె మృతితో తమకు రూ. లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు.

బస్వాపూర్ మీదుగా పోచారం వరకు బస్సులు నడపాలి

- సంగారెడ్డి ఆర్టీసీ డీఎంకు వినతి

పుల్‌కల్, జూలై 8: జోగిపేట నుంచి బస్వాపూర్ మీదుగా ఆర్టీసీ బస్సులు నడపాలని మాజీ సర్పంచులు కోరారు. సోమవారం పుల్కల్, బస్వాపూర్, ముదిమాణిక్యం గ్రామాల మాజీ సర్పంచులు డప్పూరి శ్రవన్‌కుమార్, బేగరి సంగమ్మవిష్ణయ్య, పడమటి అరుణయాదగిరిలు సంగారెడ్డిలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో జోగిపేట నుంచి ఉదయం 6గంటలకు బస్వాపూర్ మీదుగా పోచారం వరకు ఆర్టీసీ బస్సును నడిపించారని, పోచారం నుంచి పుల్కల్, బస్వాపూర్ మీదుగా పోతిరెడ్డిపల్లి జోగిపేట వరకు బస్సు నడిపేవారని గుర్తు చేశారు. అర్థాంతరంగా ఆ సర్వీసులను రద్దు చేయడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్టీసీ టెండర్లు రద్దు చేయాలని ఆందోళన



సంగారెడ్డిలోని ఆర్టీసీ ఆర్ఎం ఆఫీస్ ఎదుట బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు, చిరువ్యాపారులు

సంగారెడ్డి అర్బన్, జూలై 8: సంగారెడ్డి డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వ్యాపార సముదాయాల టెండర్ల ప్రక్రియ వెంటనే రద్దు చేయాలని చిరువ్యాపారులు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ రీజినల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ టెండర్ ప్రక్రియను నిలిపివేయాలని చిరువ్యాపారులు ధర్నాకు దిగారు. వీరి ధర్నాకు టీపీసీసీ కార్యదర్శి తోపాజి అనంతకిషన్, నాయకులు సంతోష్ కిరణ్‌గౌడ్ మద్దతు తెలిపారు. వినతి పత్రం స్వీకరించడానికి ఎవరూ రాకపోవడంతో ఆర్ఎంపై చిరువ్యాపారులు అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారుల తీరువల్లే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంతకిషన్ మండిపడ్డారు. ఆర్ఎంపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. చివరికి వినతిపత్రాన్ని ఆర్ఎం కార్యాలయ డోర్‌కు అంటించారు. అయితే టెండర్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకపోతే ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు జార్జ్, రాజు, భిక్షపతి, నవాజ్, లక్ష్మణ్, సోహెల్, రాజు, పవన్, ఇమ్రాన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కౌల్దారం పంచాయతీలో మాట్లాడుతున్న ఎంపీహెచ్ఇవో

కౌల్దారం, జూలై 8: పరిసరాల పరిశుభ్రతను కాపాడుకుంటూ ఆరోగ్యవంతులుగా ఉండాలని కౌల్దారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఈవో మదన్‌మోహన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంటు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్ఈవో మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఇర్ఫాన్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్వరం లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి

చిన్నశంకరంపేట, జూలై 8: జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యం చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ సాయిసింధు పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త ఉండాలన్నారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. జ్వరాలు ఎక్కువ ప్రబలిన గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు.

రెడ్డిపల్లిలో వైద్యశిబిరం

నర్సాపూర్, జూలై 8: నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుప్రియతో పాటు వైద్యసిబ్బంది పాల్గొని స్థానికులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేసి సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం



అల్లాదుర్గంలోని జడ్పీహెచ్ఎస్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

అల్లాదుర్గం, జూలై 8: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, వారు విధులు నిర్వహించిన సమయంలో చేసిన సేవలే చివరివరకూ గుర్తుండిపోతాయని అల్లాదుర్గం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధనుంజయగౌడ్ అన్నారు. ఈ పాఠశాలలో కొన్నేళ్లుగా విధులు నిర్వహించి మంచి గుర్తింపును తెచ్చుకున్న ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, నరేందర్‌గౌడ్, అశోక్, స్వామి, మరో పాఠశాలకు బదిలీ కావడంతో సోమవారం పాఠశాలలో వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం ఇదే పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను సైతం సన్మానించారు.

దివంగత సీఎం వైఎస్సార్‌కు ఘన నివాళి



పటాన్‌చెరు: బీరంగూడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పటాన్‌చెరు, జూలై 8: ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాలను బీరంగూడ, పటాన్‌చెరులో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. బీరంగూడలోని వైఎస్సార్‌కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ పథకాలు నేడు అన్ని ప్రభుత్వాలకు ఆదర్శంగా మారాయన్నారు. కార్యక్రమంలో భ్రమరాంబమల్లిఖార్జునస్వామి ఆలయ కమిటీ చైరన్‌సుధాకర్‌యాదవ్, నాయకులు రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని వందపడకల ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

● **మునిపల్లి:** మండల పరిధిలోని కంకోల్ గ్రామంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు.

● **నారాయణఖేడ్:** ఖేడ్‌లో ఎంపీ సురేష్ షెట్కార్ స్వగృహ ఆవరణలో సోమవారం టీపీసీసీ సభ్యుడు కర్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత సీఎం వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద్, సద్దాం నాయకులు పాల్గొన్నారు.

● **మాసాయిపేట:** మండల కేంద్రంలోని గ్రామ చావడి వద్ద ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

●**పెద్దశంకరంపేట:** పెద్దశంకరంపేట మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

●**మనోహరాబాద్:** కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జూపల్లి మల్లారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లాదుర్గంను సంగారెడ్డి జిల్లాలో కలపాలి

అల్లాదుర్గం, జూలై 8: రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసే లోగా అల్లాదుర్గం మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని మండలంలోని చిల్వర్ గ్రామ యూత్ నాయకుడు దత్తుగౌడ్, సంగమేశ్వర్, రఘువీర్, ప్రకాశ్, రాఖీ, నాగరాజు, శేఖర్‌రెడ్డి తదితరులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా సానుకూలంగా స్పందించి సంగారెడ్డి జిల్లాలో విలీనం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

పొగాకు వల్ల అనర్థాలపై అవగాహన

నారాయణఖేడ్,జూలై 8: పొగాకుతో కలిగే అనర్థాలపై సోమవారం ఖేడ్‌లో పొగాకు నియంత్రణ విభాగం జిల్లా పర్యవేక్షకుడు విష్ణువర్ధన్‌రెడ్డి స్థానిక పోలీసులతో కలిసి అవగాహన కల్పించారు. పట్టణంలోని రాజీవ్‌చౌక్, బసవేశ్వర చౌక్, బస్టాండ్‌లతో పాటు పరిసరాల్లోని టీ షాపులు, పాన్‌షాప్‌ల వద్ద పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల కలిగే అనర్థాల గురించి సమగ్రంగా వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే రూ.200 జరిమానా విధిస్తామన్నారు. ఎవరైనా విద్యాలయాల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌కు ఖేడ్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

నారాయణఖేడ్,జూలై 8: ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఉమ్మడిజిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలికల విభాగంలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో ఖేడ్‌లోని ఈతక్షిల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు సారిక, సాయిస్ఫూర్తి, రాగప్రియ, కృష్ణవేణిలు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 12 నుంచి 14వ తేది వరకు కల్వకుర్తిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థినిలు పాల్గొంటారని పాఠశాల కరస్పాండెంట్‌శరత్‌కుమార్, పీఈటీ శ్రీనాథ్ తెలిపారు. ఈసందర్భంగా వారు విద్యార్థినిలను అభినందించారు.

డీఈవోను సన్మానించిన టీపీటీఎఫ్ నాయకులు



డీఈవోతో టీపీటీఎఫ్ నాయకులు

సంగారెడ్డి అర్బన్, జూలై 8: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులు విజయవంతంగా నిర్వహించినందుకుగాను టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ సందర్భంగా డీఈవోకు శాలువా కప్పి సన్మానించారు. అలాగే బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని డీఈవోను టీపీటీఎఫ్ నాయకులు కోరారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్యయాదవ్, సోమశేఖర్, ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్, సోషల్ మీడియా సభ్యులు పుండరీకం, సంతోశ్, కంది, హత్నూర, మనూరు, నాగల్‌గిద్ద అధ్యక్షులు పాల్గొన్నారు.

రంగంపేట తైబజార్ వేలం రూ.1.47లక్షలు

కౌల్దారం, జూలై 8: మండలంలోని రంగంపేట తైబజార్ వేలం పాటను రూ.1లక్షా 47వేలకు బొద్దుల జోగినాథ్ దక్కించుకున్నారు. మండలంలోని రంగంపేట, కౌల్దారం గ్రామ పంచాయతీల తైబజార్ వేలం(2024-25) పాటను సోమవారం నిర్వహించారు. రంగంపేటలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి మహ్మద్ గఫార్ మియా సమక్షంలో వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన బొద్దు జోగినాథ్ దక్కించుకున్నారు. కౌల్దారంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు సమక్షంలో వేలంపాట నిర్వహించబోగా, గతంలో తైబజార్ వేలంపాటలో బకాయ ఉన్నవారి నుంచి వసూళ్లు చేసిన తర్వాతనే వేలం నిర్వహించాలని గ్రామస్థులు అడ్డుకోవడంతో వాయిదా వేశారు.

గ్రామాల్లో ఘనంగా ఆషాఢ బోనాలు



వెల్దుర్తిలో బోనాలతో మహిళల ఊరేగింపు

వెల్దుర్తి/రేగోడు, జూలై 8: ఆషాడమాసాన్ని పురస్కరించుకొని సోమవారం వెల్దుర్తి, రేగోడు మండలాల్లో గ్రామ దేవతలకు బోనాల ఉత్సవాలను నిర్వహించారు. వెల్దుర్తిలో గౌడసంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే బోనాల ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన సోమవారం ముత్యాలమ్మ, పోచమ్మలకు ప్రత్యేక పూజలు, విశేషాలంకరణ చేసి పట్టు బట్టలు సమర్పించి, ఒడిబియ్యాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సాయంత్రం డప్పుచప్పులు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల శివాలు ఊగుతూ బోనాలను ఊరేగించి అమ్మవార్లకు సమర్పించారు. అదేవిధంగా రేగోడు మండలం చౌదర్‌పల్లి గ్రామంలో సోమవారం ఘనంగా బోనాలు తీశారు. గ్రామంలోని శ్రీ పోచమ్మ, శ్రీ దుర్గమ్మ దేవి ఆలయాల్లో బోనాలను సమర్పించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

టేక్మాల్, జూలై 8: ప్రతీ ఉపాధ్యాయుడు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు పనిచేయాల్సిన అవసరం ఉందని టేక్మాల్ ఎంఈవో నీలకంఠం పేర్కొన్నారు. టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మాట్‌పల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేశారు. ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులను తీర్చిదిద్దితే ఉన్నత స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాజిద్, ఉపాధ్యాయులు ఉన్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి: సీఐటీయూ

సంగారెడ్డి రూరల్/హత్నూర, జులై 8 : గత కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు అన్యాయం చేస్తే సహించబోమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు హెచ్చరించారు. సంగారెడ్డిలో డీసీఎల్ రవీందర్‌రెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్నూర మండలం గుండ్లమాచనూర్ గ్రామ శివారులోని ఎపిటోరియా యూనిట్-3 పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని సాయిలు హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, నాయకులు రవి, రాజేష్, మల్లేశ్, రాజు, అశోక్, వెంకటేశం తదితరులు ఉన్నారు.

'మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి'

మునిపల్లి, జూలై 8: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు సేవలందించాలని ఎమ్మార్వో తెన్‌మొళి మీ సేవా కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం మునిపల్లి తహసీల్ కార్యాలయంలో మండలంలోని మీ సేవా కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా సేవలందించాలని సూచించారు. అలాగే పౌతి మార్పిడి విషయంలో క్షుణ్ణంగా పరిశీలించి సరిపోను పత్రాలు ఉంటేనే ఆన్‌లైన్ నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రేషన్ కార్డులో తప్పొప్పులు, పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. సమావేశంలో ఆర్ఐ రవీందర్, కార్యాలయ సిబ్బంది, మీ సేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పీడీఎస్‌యూ ధర్నా

సదాశివపేట, జూలై 8: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, సదాశివపేట మండలంలో సంక్షేమ కళాశాల, హాస్టల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పీడీఎస్‌యూ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

'ఆర్టీసీ కాలనీలో సమస్యలను పరిష్కరించాలి'

జహీరాబాద్, జూలై 8: పట్టణంలోని పస్తాపూర్ ఆర్టీసీ కాలనీలో సమస్యలు తిష్టవేశాయని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కాలనీలో అంతర్గత రోడ్లు లేవని, మురుగు కాలువలు లేక మురుగునీరంతా రోడ్లపై ప్రవహిస్తున్నదని వాపోయారు.